క్లుప్తంగా

3న విగ్రహ ప్రతిష్ఠ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

ఒంగోలు మెట్రో: స్థానిక గాంధీ రోడ్డు దక్షిణం బజార్‌లోని వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కమిటీ నిర్వాహకులు చుండూరి శ్రీమన్నారాయణ తెలిపారు. రామానుజకుటంలో ఆదివారం మాట్లాడుతూ సెప్టెంబరు 3వ తేదీన ఆదివారం విగ్రహ ప్రతిష్ఠ , సోమవారం భద్రాచలం సీతారామచంద్ర స్వామి కల్యాణం జరుగుతాయని చుండూరి శ్రీమన్నారాయణ తెలిపారు. స్వామివారి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. చుండూరు వెంకట వాసుదేవ మూర్తి, చుండూరు రంగనాయకులు నాగరాజు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ర్యాలీ

ఒంగోలు: పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ప్రవీణ్ ప్రకాష్‌ను తొలగించాలని యూటీఎఫ్ మధ్యంతర రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్ చేసింది. ఆదివారం సాయంత్రం స్థానిక చర్చిసెంటర్ నుంచి రాంనగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంఎల్‌సీ ఐ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయ వర్గాలను కించపరుస్తూ మాట్లాడుతున్న ప్రవీణ్ ప్రకాష్‌ను ఆ బాధ్యతల నుంచి తొలగించాలన్నారు. ఎంఎల్‌సీ కెఎస్ లక్ష్మణ్‌రావు, మరో ఎంఎల్‌సీ షేక్ సాబ్జీ, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఒంగోలు సబర్బన్: ఒంగోలు నగరంలోని కొండపై నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టారు. అందులో భాగంగా విద్యుత్ టవర్లు ఏర్పాటు చేసేందుకు లైన్‌కు అడ్డంగా ఉన్న చెట్లు తొలగించేందుకు సోమవారం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు 33/11 హాస్పిటల్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపేస్తారని డీఈఈ జి.వినయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కోర్టు సెంటర్, రాజాపానగల్ రోడ్డు, శ్రీగిరి కొండ మీద, గద్దలగుంటలోని కొంత భాగాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి

ఒంగోలు: పదోన్నతులు, బదిలీలు తరువాత ఉపాధ్యాయులకు చెల్లించని జీతాలు వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర నాయకులు పీవీ సుబ్బారావు డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వద్ద ఈ మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా అధ్యక్షులు కేవీజీ కీర్తి, ప్రధాన కార్యదర్శి బి.అశోక్‌కుమార్, ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి వై.వెంకట్రావు, జిల్లా అసోసియేటెడ్ ఉపాధ్యక్షులు ఎస్.లక్ష్మీనారాయణ, పి.రంగారెడ్డి, సీహెచ్ కొండయ్య, వై.వెంకటేశ్వర్లు, బి.వెంకట్రావు, కె.సుబ్బారావు, ఎం.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర జయప్రదం చేయండి

దర్శి: రాష్ట్రాన్ని రక్షించండి.. దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో జరిగే ప్రచార జాతర బస్సు యాత్ర జయప్రదం చేయాలని నియోజకవర్గ కార్యదర్శి ఎం. రమేష్ బాబు కోరారు. స్థానిక గుజ్జుల సరళాదేవి భవన్‌లో ప్రచార జాతర కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ 17న విశాఖ పట్టణంలో మొదలయ్యే బస్సు యాత్ర 28,29 తేదీల్లో ప్రకాశం జిల్లా కనిగిరిలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కె. హనుమంతరావు, పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కల్లూరి చిన్నాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు రక్షణ కల్పించాలి

దర్శి: బొట్లపాలెంలో దాడి చేసిన ఘటనలో ఇబ్బంది పడిన మౌనిక కుటుంబానికి రక్షణ కల్పించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి. రమాదేవి కోరారు. బొట్లపాలెంలో మౌనిక కుటుంబాన్ని ఆదివారం రమాదేవి పరామర్శించారు. ఐద్వా అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం మౌనికకు ఉన్న ఇద్దరు కుమార్తెలను ఆదుకోవాలని కోరారు. జిల్లా కార్యదర్శి కె. రమాదేవి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

కురిచేడు: మండలంలోని పడమర వీరాయపాలెంలో గల శ్రీ కరుణా అనాథ వృద్ధాశ్రమంలో చిన్నారి జన్మదిన వేడుకలను ఆదివారం నిర్వహించారు. పల్నాడు జిల్లా వితంరాజుపల్లి గ్రామానికి చెందిన వజ్రాల సుబ్బారెడ్డి మనుమరాలు మోక్షజ్ఞ పుట్టిన రోజు వేడుకలను తల్లిదండ్రులు నరేంద్ర, నళిని నిర్వహించారు. కేక్ పంచిపెట్టి, అన్నదానం చేశారు. విజయలక్ష్మి, పిన్ని రేణుక, పద్మ ,ఎస్వీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మౌలిక సమస్యలపై ఎంపీను కలిసిన సంకువారిగుంట గ్రామస్తులు



మురళికి పుష్పగుచ్ఛం ఇస్తున్న శ్రీనివాసరెడ్డి

కొత్తపట్నం: సంకువారిగుంటలో ఎస్సీలు అధికంగా ఉన్నారని.. ఆ పంచాయతీలో మౌలిక వసుతుల కల్పించాలని ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి ఆదివారం సంకువారిగుంట గ్రామస్తులు వినత పత్రం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ తారు రోడ్డుకు మరమ్మతులు, రోడ్డుకు, చెరువుకు చిల్ల చెట్లు తొలగించాలని, సంకువారిగుంట గ్రామానికి వెళ్లాలంటే 1.4 కి.మీ మధ్యలో బ్రిడ్జి నిర్మించాలని ఎంపీ దృష్టికి తీసికెళ్లారు. స్పందించిన ఎంపీ చిల్ల చెట్లు, రోడ్డు మరమ్మతులకు తన సొంత నిధులతో పొక్లెన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. వారం రోజుల్లో పొక్లెన్ మీ గ్రామానికి వస్తుందని దగ్గరండి డొంకలు, గ్రావెల్ రొడ్డు పనులు, చిల్లచెట్లు వంటి పనులు చేసుకోవాలని చెప్పారు. గ్రామస్తులు దుగ్గిరాల విజయ్ కుమార్, సురేంద్ర, టి.కొండలరావు, పి.కొండలరావు, చెక్కా కామేశ్వరరావు గ్రామస్తుల పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

విజయవాడ (కొత్తపట్నం): గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను తీర్చాలని రాష్ట్ర రెడ్డి సంఘం యూత్ ఉపాధ్యక్షుడు పురణి కృష్ణారెడ్డి.. ఏపీ టవర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులైన విశ్రాంతి ఐఏఎస్ దమ్ము మురళిని కోరారు. విజయవాడలో ఆయన నివాసానికి వెళ్లి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని సమస్యలు రాజకీయ పరిస్థితులను ఆయన దృష్టికి తీసికెళ్లారు. జిల్లాలో కొన్ని ముఖ్యమైన సమస్యలను ఆయనతో చర్చించారు. పేదవారికి ఎటువంటి సమస్య ఉన్నా తప్పని సరిగా కృషి చేస్తానని, ఇప్పటికే పేద ప్రజలకు కొన్ని సేవా కార్యక్రమాలు చేస్తున్నాని తెలిపారు. వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగ జగరల్ సెక్రటరీ కొండూరి నవీన్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బాలినేని, మాగుంటకు ఘన స్వాగతం



మాజీ మంత్రి బాలినేనికి యాపిల్ పండ్ల భారీగజమాలతో సత్కారం



పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ

బేస్తవారిపేట: కొమరోలులో కామూరివారి రాజన్న నిత్యభోజనశాలలను ప్రారంభించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిలకు ఆదివారం బేస్తవారిపేటలో ఘన స్వాగతం లభించింది. వైఎస్సార్‌సీపీ నాయకుడు కామూరి రమణారెడ్డి, ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, నియోజకవర్గ నాయకుడు చేగిరెడ్డి లింగారెడ్డి, వైఎస్సార్ సీపీ శ్రేణులు స్థానిక జంక్షన్‌లో ఘనస్వాగతం పలికారు. భారీ యాపిల్ పండ్లతో తయారు చేసిన గజమాలతో సత్కరించారు. హెలికాప్టర్‌తో పూలవర్షం కురిపించారు. బేస్తవారిపేట జంక్షన్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు.

హెలికాప్టర్‌ను చూసేందుకు ప్రజల ఆసక్తి

కొమరోలు: పట్టణంలోని కామూరివారి రాజన్న నిత్య భోజనశాలను ప్రారంభించేందుకు మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి వస్తున్న సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో పూలవర్షం కురిపించడానికి హెలికాప్టర్‌ను ఏర్పాటు చేశారు. మండలంలోని ఇడమకల్లు గ్రామసమీపంలోని క్రాస్‌రోడ్డు వద్ద హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేయగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచే హెలికాప్టర్ వస్తుందనే ఉద్దేశంతో ప్రజలు హెలికాప్టర్‌ను చూడటానికి భారీగా తరలివచ్చారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హెలికాప్టర్ కొమరోలు మండలంలో చక్కర్లు కొడుతుండగా ప్రజలు ఆసక్తితో తిలకించారు.

పోలేరమ్మతల్లికి జలాభిషేకం



నాగార్పమ్మతల్లి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ముండ్లమూరు: మండల కేంద్రమైన ముండ్లమూరులో పోలేరమ్మతల్లికి భక్తులు జలాభాషేకం నిర్వహించారు. గ్రామస్తులు అమ్మవారికి పొంగళ్లు పొంగించి నైవేద్యం సమర్పించారు. 101 బిందెలతో జలాభిషేకం నిర్వహించారు. అలాగే నాగార్పమ్మతల్లి వేడుకలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. యాదవ రాజుల ఇలవేల్పు శ్రీనాగార్పమ్మతల్లికి జమ్ముల కుటుంబ సభ్యులు ప్రతి ఏటా కొలుపులు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారు.

అంకాళమ్మకు ప్రత్యేక పూజలు

తర్లుపాడు: తర్లుపాడు గ్రామ ప్రజల ఇలవేల్పు అంకాళమ్మ తల్లికి ఆదివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు అమ్మవారి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి, నైవేద్యాలు సమర్పించారు. బొడిచర్ల, సీతానాగులవరం, మీర్జపేటతో పాటుగా పలు గ్రామాల నుంచి భక్తులు హాజరై మొక్కులు చెల్లించారు.

గుంటి గంగా భవానికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో గంగాభవాని అమ్మవారు

తాళ్లూరు (ముండ్లమూరు): జిల్లాలో ప్రసిద్ధి గాంచిన గుంటి గంగాభవాని అమ్మవారికి భక్తులు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు విజయలక్ష్మి, ప్రకాశరావులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అమ్మవారికి ఆరు చీరెలు సమర్పించారు. ఆలయానికి 18965 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆర్‌ఏ శ్రీనివాసరావు తెలిపారు. ఈఓ ఏబీ భాస్కరరెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు సౌకర్యాలను కల్పించారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం



యూనియన్ జెండాను ఆవిష్కరిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

కంభం: స్థానిక జీఆర్‌ఆర్ అండ్ టీపీఆర్ డిగ్రీ కళాశాలలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షుడు బి.అంకిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. యూనియన్ ప్రాముఖ్యత, సమస్యలు, వర్తమాన విషయాలు, యూనియన్ నడిపే విధానం తదితర విషయాలపై చర్చించారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహమ్మద్ ఇబ్రహీం, గౌరవ అధ్యక్షునిగా పాండు రంగారెడ్డి, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా గురుమూర్తి రాజు, ట్రెజరర్‌గా శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అమానుల్లా ఖాన్, ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలు, సలహాదారులు, ఈసీ మెంబర్లను ఎన్నుకున్నారు. కందులాపురం కూడలిలో యూనియన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రామక్రిష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి డా.సుబ్బారావు, కోశాధికారి రామకోటేశ్వరరావు, ఎన్జీవో సంఘం అధ్యక్షుడు రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన




వైద్యశిబిరంలో మాట్లాడుతున్న క్లబ్ అధ్యక్షుడు

కంభం: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వాసవీవిద్యానికేతన్‌లో ఆదివారం నిర్వహించిన ఉచితరక్తనాళాల వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యశిబిరాన్ని వాసవీ విద్యాసంస్థల అధినేత గోళ్ల సుబ్బరత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, క్లబ్ అధ్యక్షుడు మహబూబ్ బేగ్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతంలో వారికోసిస్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా అధునాతన వైద్యపరీక్షలతో పాటు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయిస్తారన్నారు. 105 మందికి రక్తనాళాల పరీక్షలు నిర్వహించగా 18 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారని తెలిపారు. వారికి హైదరబాదులో ఉచితంగా లేజర్ వారికోస్ సర్జరీ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెక్రటరీ వెంకట శ్రీనివాసరావు, ట్రెజరర్ బాలరంగారావు, డా.పులిశ్రీనివాస ప్రసాద్, గుడయ్య, దాదా, హజరత్ గూడెం సర్పంచ్ మహబూబ్ పీరా, రంగా, చౌదరి, రోషన్, తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

పెద్దదోర్నాల: మండల కేంద్రంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. సాయి లిక్విడ్ లవ్ నేత్యత్వంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని ఎస్సై అంకమరావు ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొని రక్తదానం చేశారు. సత్యసాయి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తంగిరాల రామిరెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

చెస్ విజేతలకు బహుమతుల పంపిణీ



విజేతలతో పాఠశాల సిబ్బంది

మార్కాపురం టౌన్: స్థానిక అరవింద సమగ్ర విద్యా కేంద్రంలో ఆదివారం ఏపీ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో మార్కాపురం జెడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించినట్లు ఫిజికల్ డైరెక్టర్ శ్యామలాదేవి తెలిపారు. అండర్-11 విభాగంలో ఏవీ నాగనందిని, నాగ భార్గవి వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాలు, అండర్-13 విభాగంలో ఎం.స్నేహశ్రీ ప్రథమ బహుమతి సాధించారని వివరించారు. వీరికి ఏపీ చెస్ అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు బహుమతులు అందించారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

కురిచేడు: ఏపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మండలశాఖ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసులు మాట్లాడుతూ సింగరాజు రామకృష్ణయ్య ఉద్యమ నిర్మాణంలో చేసిన కృషిని కొనియాడారు. ఎన్నికల పరిశీలకులుగా శ్రీగిరి, ఎన్నికల అధికారిగా ఎల్వీప్రసాద్ వ్యవహరించారు. నూతన కార్యవర్గ అధ్యక్షులుగా పఠాన్ కరిముల్లా, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాజా రహంతుల్లాను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. జిల్లా కార్యదర్శి మల్లికార్జునరావు, శివరామకృష్ణ, మండల బాధ్యులు పద్మ, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

శిద్దా సుధీర్‌కు సత్కారం



శిద్దా సుధీర్‌ని అభినందిస్తున్న పొట్లూరి భాస్కరరావు, తదితరులు

ఒంగోలు: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ మండలి సభ్యునిగా నియమితులైన శిద్దా సుధీర్‌కుమార్‌ను ఆదివారం ఆయన నివాసంలో ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఎలెక్ట్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్‌లు కలిసి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని మంచి పదవులు పొందాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే శ్రీగిరి గిరి ప్రదక్షిణ బ్రోచర్‌ను శిద్దా సుధీర్‌కుమార్ తన నివాసంలో ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుండూరి రవిబాబుతోపాటు అద్దంకికి చెందిన వ్యాపారవేత్త అరుణ్‌కుమార్ బృందం, గుంటూరుకు చెందిన గుమ్మా గోపీ యూత్‌ఫోర్స్ సభ్యులు, దొనకొండకు చెందిన శిద్దా యూత్‌ఫోర్స్ సభ్యులు ఉప్పుటూరి కృష్ణారావు, గౌస్‌బాషా, మణికంఠ ఆధ్వర్యంలో శిద్దా సుధీర్‌కుమార్‌ను గజమాలతో సత్కరించారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో..

ఒంగోలు: తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యునిగా నియమితులైన ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దా వీర వెంకట సుధీర్‌కుమార్‌ను ఒంగోలు రెడ్‌క్రాస్ చైర్మన్ పి.ప్రకాష్‌బాబు అభినందించారు. ఆదివారం శిద్దా సుధీర్ ఇంటికి చేరుకుని పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, లయన్స్ సిటిజన్స్ అధ్యక్షుడు శ్రీరామ్‌రెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు పవన్‌కుమార్, జనార్దన్, ఆంధ్రా శ్రీనివాస్ తదితరులున్నారు.

ప్రత్యామ్నాయ విధానాల కోసం కృషి చేయాలి

ఒంగోలు: శాస్త్రీయ చరిత్ర, ప్రత్యామ్నాయ విధానాల అమలు కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని మాజీ ఎంఎల్‌సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. యూటీఎఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఆదివారం స్థానిక ఎన్టీఆర్ కళా క్షేత్రంలో ప్రారంభమైంది. విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రపంచ చరిత్రల మానవజాతి పరస్పర సహకారంతోనే అభివృద్ధి చెందిందన్నారు. సమష్టి కృషి ద్వారా సంపద సృష్టించడం మానవ జాతి ప్రత్యేకత అని, కులం, మతం ప్రాంతాల విభేదాలతో ఉన్న దేశాల అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. పరిశీలన, పరిశోధన, ప్రశ్నించే తత్వాన్ని అందిపుచ్చుకున్న దేశాలు వైజ్ఞానికంగా అభివృద్ధి చెందాయని, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. చంద్రయాన్ 3 విజయవంతం వెనుక మన దేశ శాస్త్రవేత్తలతో పాటు ఇతర దేశాల కృషి, వైఫల్యాలున్నాయన్నారు. మానవజాతి పరిణామ క్రమంలో మానవ రూపానికి రావడానికి దారితీసిన పరిణామక్రమం అధ్యయనం చేసిన డార్విన్ సిద్ధాంతం నేటికీ శాస్త్రీయ సిద్ధాంతం అన్నారు. డార్విన్ పరిణామ సిద్ధాంతం పాఠ్యాంశాల నుంచి తొలగించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠ్యాంశాలు అన్నింటిలో చరిత్రలో నిరూపించిన వైజ్ఞానిక అంశాలు ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎంఎల్‌సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులను ఉపాధ్యాయులు నిశితంగా అధ్యయనం చేయాలన్నారు. పాఠ్యాంశాలలో ఉన్న అశాస్త్రీయ అంశాల తొలగింపు కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. యూటీఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు అయిందని, ఈ కాలంలో విద్యారంగంలో అనేక విజయాలు, హక్కులను ప్రస్తుత పాలకులు రద్దు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ కార్యదర్శి రిపోర్టును ప్రవేశపెటిట విద్యారంగంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పదో తరగతి మోడల్ ప్రశ్న పత్రాలను రూపొందించిన ఉపాధ్యాయులను అభినందించారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, రాష్ట్ర సహ అధ్యక్షులు కె.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ అండ్ పవర్‌మెంట్ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రకాష్

చీమకుర్తి: సంతనూతలపాడులో ఆదివారం రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.ప్రకాష్ చేతులు మీదుగా యూత్ అండ్ పవర్‌మెంట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ శనగల వెంకట రమణ ఆధ్వర్యంలో జరిగింది. ఇప్పటి వరకు ట్రస్ట్ ద్వారా సేవాకార్యక్రమాలు చేసిన తాము ఇక నుంచి యూత్ అండ్ పవర్‌మెంట్ ద్వారా ఉద్యోగాల ఎంపికలో అవసరమైన మార్గదర్శకాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్ నిర్వాహకులను అభినందించారు. నారాయణస్వామి చౌదరి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, శివయ్య పాల్గొన్నారు.

పాస్టర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం



డాక్టరేట్ అందుకుంటున్న ప్రసాదరావు

మార్కాపురం: మార్కాపురానికి చెందిన ఈసీఐ సౌతాంధ్ర చర్చి పాస్టర్ ఎ.ప్రసాదరావుకు హైదరాబాద్‌కు చెందిన న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్రసాదరావు గత 20 ఏళ్లుగా ఈసీఐలో చేసిన సేవలకు గుర్తింపుగా డాక్టరేట్ అందజేశారు. సమాజంలో శాంతి, ప్రజల మధ్య ఐక్యత నెలకొల్పే విధంగా సమావేశాలు నిర్వహించినందుకుగాను ఆయనకు డాక్టరేట్‌అందించారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయండి



ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని సన్మానిస్తున్న పొదిలి నాయకులు

మార్కాపురం: వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జి.శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సూచించారు. ఆదివారం మార్కాపురంలో పొదిలి వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్మెల్యేను కలిసి తమకు పదవి లభించినందుకు సన్మానించారు. శ్రీనివాస్‌ను సన్మానించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలు కీలకమని, ఇప్పటి నుంచే గ్రామ స్థాయి నుంచి పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పొదిలి నాయకులు నూర్జాహాన్, కె.సుబ్బారెడ్డి, జి.చెన్నారెడ్డి, పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

ఒంగోలు డివిజన్

9010224456 90103 57744

90102 02762 90102 02856

Office mail : sakshiongads@gmail.com